కర్నూలు | నంద్యాల
వార్త
16 సెప్టెంబర్ , 2023 శనివారం పేజీలు 4

# వైద్య విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

**- నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**



**నంద్యాల విద్య, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** వైద్య విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ఖచ్చితమైన అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి అంజాద్ బాష పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళశాలను విజయనగరం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇంచార్జీ మంత్రితో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మైనార్టీ సలహాదారు హబిబుల్లా, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహాయ కార్యదర్శి గంగుల ప్రభాకర్‌రెడ్డి, కళశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు 11 మెడికల్ కళాశాలలు ఉన్నాయని ఈ నాలుగు సంవత్సరంల్లోనే ముఖ్యమంత్రి మరో 17 మెడికల్ కళాశాలల మంజూరు చేయించారని పేర్కొన్నారు. అందులో నేడు 5 కళాశాలలు ప్రారంభించడం విశేషం అన్నారు. ముఖ్యమ ంత్రి వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆరోగ్యశ్రీ తో పాటు ఫ్యామీలి డాక ్టరు, జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు...

2లో



# రెవెన్యూశాఖలో..
# విఆర్‌ఓల అవినీతి బాగోతం.!?

: రైతులకు అన్యాయం చేస్తున్న విఆర్‌ఓలు
: ఒక వైపు కేసులు నమోదు.. మరో వైపు గ్రామ సర్పంచ్‌ల ఫిర్యాదులు
: ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులపై నిఘా ఉంచని ఏసిబి అధికారులు

ప్రతి పనికి ఒక రేటు కేటాయించుకోని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రైతుల జోబులు ఖాళీ చేస్తున్న కొందరు అవినీతి అక్రమ విఆర్‌ఓల బాగోతంపై ప్రత్యేక కథనం..

• వివరాలు 2లో

# రైతన్నలకు ఖరీఫ్ సీజన్‌లో.. కనికరించని ప్రకృతి..!

- మొక్కజొన్న దిగుబడిలేక దిగాలుచెందిన రైతన్నలు
- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుదకోవాలి

ప్రకృతిపై అధారపడి భూమనినమ్ముకుని రైతన్నలు జీవనయానం సాగిస్తున్నారు. ఖరీఫ్‌సీజన్‌లో సాగుచేసినపంట దిగుబడి రాక నష్టపోయినారబీసీజన్‌లోనైనా అశించిన దిగుబడివచ్చి లాభంవస్తుదనీ ఆశతో రైతన్నలు పంటలు సాగుచేస్తున్నారు. తాను వ్యవసాయం నమ్ముకుని జీవనం సాగిస్తూ వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పిస్తున్న దన్నజీవులు రైతన్నలు. రైతే రాజు సమాజానికి వెన్నుముఖ అనీ ప్రకటనలు గుప్పిస్తూ వేదికులపైఉపన్యాశాలు దచ్చికొడుతూ రైతుల సంక్షేమం తమ ప్రభుత్వం లక్ష్యమని చెపుతున్నారు పాలకవార్గలు కానీ వారిమాటలకు అచరణలో ఏమాత్రం పొంతనలేదనడంలో అతిశయోక్తిలేదు. రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటులేక పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అయినా మొక్కవోని ధైర్యంతో వ్యవసాయ రంగాన్ని రైతన్నలు వీడటంలేదు.

*పగిద్యాల, ప్రభాతార్త :*



రైతన్నలకు వ్యవసయా రంగం అశలదూరంగా మారింది. మృగశరకార్తీ ప్రారంభమైన అలస్యంగా వాతావరణంలో మార్పు రావడం జరిగింది. సకాలం వర్షాలు పడతాయనీ భావించిన రైతన్నలు వ్యవసయా బావుల కింద ఖరీఫ్‌లో మొక్కజొన్న పంటను సాగుచేశారు. అయితే వర్షాలు సకాలంలోపడకపోవడంతో పంటదిగబడి పూర్తిగా సగానికి సగం తగ్గిపోయింది. పెట్టుబడులు కూడా వచ్చే అవకాశ: లేకుండా పోయిందనీ రైతన్నలు విచారం వ్యక్తం చేస్తున్నారు. పగిద్యాల మండలంలోని వివిధగ్రామాలలో ఖరీఫ్‌సీజన్‌ట వ్యవసాయ బావుల కింద, మెట్టపొలాల్లో వివిధరకాల పంటలను రైతన్నలు సాగుచేశారు. మొక్కజొన్న 7900ఎకరాలలో సాగుచేశారు.కంది 272 ఎకరాలు, మిరప 260 ఎకరాలు, పత్తి 580 ఎకాలు ఉల్లి 190 ఎకరాలు, మినుములు పెసర 290 ఎకరాలలో సాగుచేశారు. అయితే వ్యవసాయ బావుల కింద సాగుచేసిన మొక్కజొన్న పంట దిగుబడి సగానికి సగం తగ్గిపోవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయామనీ విచారంవ్యక్తంచేస్తున్నారు. ఎకరాకు రూ. 25వేల ప్రకారం కౌలుదారులు మునిగుత్త మొత్తం ముందుగా చెల్లించారు. రూ. 20వేలు పట్టుబడి పెట్టారు.ఎకరాకు రైతుల శ్రమను పక్కన బెడితే ఎకరాకు రూ. 45వేల ఖర్చు వచ్చిందనీ, అయితే దిగుబడి 15క్వీటాళ్లు రావడంతో ఎకరాకు రూ.30వేలు వచ్చిందనీ వర్షాభావ పరిస్థితులవల్ల పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదనీ, ఎకరాకు రూ.15వేల నష్టం వాటిల్లినట్లు రైతులు పేర్కొంటున్నారు.

• వివరాలు 2లో

# వైకాపా అరాచక పాలనను అంతమోదించడానికే జనసేన,తెదేపా అపూర్వ కలయిక..!

- ప్రభుత్వం ఆరంభంలో ప్రజావేదిక కూల్చడంతోనే వైకాపా పతనం ప్రారంభమైంది
- నాలుగున్నరేళ్ల పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసావు..
- ఈ నాలుగు నెలలు నీతో యుద్ధమే.. - జనసేన టిడిపి నాయకులు

2లో

**ఆదోని, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**
వైకాపా అరాచక పాలనను అంతమోదించడానికే జనసేన,తెదేపా అపూర్వ కలయిక జరిగిందని జనసేన భాద్యుడు మల్లప్ప తెలిపారు. శుక్రవారం జనసేన కార్యాలయం నుండి టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు వర్గం,అసమ్మతి వర్గం టిడిపి మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు సూరం భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప వర్గాలుగా ఆదోని నియోజకవర్గంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనతో రిలే నిరాహార దీక్ష శిబిరాలకు ఆదోని జనసేన భాద్యుడు మల్లప్ప నాయకులు,కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష శిబిరాలకు చేరుకుని దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి బాబుకు సంఘీభావం తెలిపారు. తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసావు,ఈ నాలుగు నెలలు..



# చవితికి.. బొజ్జగణపయ్యలు సిద్ధం..!



- తొలిపూజకు సిద్ధమవుతున్న వినాయక విగ్రహాలు..
- వినాయక చవితికి ప్రారంభమైన సందడి..

"వక్రతుండ మహాకాయ కోటి సూర్యసమప్రభ, నిర్విఘ్నం కురుమే దేవా సర్వ కార్యేషు సర్వదా" అంటూ భక్త కోటిచే తొలి పూజలందుకునేందుకు గౌరీ తనయుడు రూపుదిద్దుకుంటున్నాడు.. మరి కొద్ది రోజుల్లో అంటే మూడు రోజుల్లో జరుపుకోనున్న వినాయక చవితి వేడుకల కోసం తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు తుది మెరుగులు దిద్దుకుని మార్కెట్‌లోకి వచ్చేసాయి"..

**కోసిగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**
గాజు నుంచి చెక్క వరకు మార్బుల్ నుంచి మట్టి వరకు అద్భుతంగా రూపుదిద్దుకుంటున్న బాల గణపయ్యలును కొనుగోలు చేసేందుకు వస్తున్న భక్తజనాలతో ఆయా ప్రాంతాలు సందడిగా మారుతున్నాయి..ఎక్కువగా ఐదు అడుగుల నుంచి 15 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలను వివిధ రూపాల్లో తయారు చేస్తున్నారు.. రూ.4వేల నుంచి రూ.25వేల వరకు వీటి ధరలు పరిమాణాన్ని బట్టి నిర్ణయించారు.. ఈసారి హానికర రంగులు వినియోగించకుండా సహజ సిద్ధంగా శాస్త్రం చెప్పిన ప్రకారమే గణనాధులను తయారు చేయటానికి ఎక్కువ మక్కువ కనబర్చినట్లు తయారీదారులు చెబుతున్నారు.. అయితే వాటి అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయని వారంటున్నారు.. తయారీ చేసిన విగ్రహాలన్నీ అమ్ముడు పోతేనే కొంత వరకు లాభం ఉంటుందని లేకుంటే ఉండదని చెబుతున్నారు..

2లో

# డిసెంబరు నాటికి నగరడోన ప్రాజెక్టును పూర్తి చేస్తాం..

**- విద్య,వైద్య,వ్యవసాయ రంగాలకు పెద్దపీఠ వేసిన సిఎం జగన్**
**- బెల్డోన గ్రామ పంచాయతీకి సంక్షేమ పథకాల ద్వారా రూ.13కోట్ల14లక్షలు లబ్ది : మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**
డిసెంబరు నాటికి నగరడోన ప్రాజెక్టును పూర్తి చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండల పరిధిలోని బెల్డోన గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామ సర్పంచ్ సావిత్రి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం జగన్ విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ కార్పోరేట్ విద్యాసంస్థలకు ఏ మాత్రం తగ్గకుండ నాడు-నేడు పథకం ద్వారా డిజిటల్ క్లాస్ రూంలు,ఇంగ్లీష్ మీడియం స్కూల్,2జతల యూనిఫాం,స్కూల్ బ్యాగ్,పాఠ్యపుస్తకాలు ప్రతి విద్యార్థికి అవసరమైన 8రకాల వస్తువులు అందచేసి విద్యకు ఎటువంటి ఆటంకాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లడపట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే గొప్ప భాద్యతను ప్రభుత్వం స్వీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి రైతులకు సూచనలు,సలహాలు,సహకారాలు అందించడానికి రైతుభరోసా కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. ఆలూరు నియోజకవర్గంలో త్వరలో నగరడోన రిజర్వాయర్ పూర్తి చేసి నియోజకవర్గంలో తాగు, సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయో..లేదో అడిగి తెలుసుకున్నారు. బెల్డోన గ్రామ పంచాయతీకి సంక్షేమ పథకాల ద్వారా రూ.13కోట్ల14లక్షలు అర్హులైన వారికి లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్ర ్మంలో మంత్రి సోదరుడు,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఎంపిపి జూటూరు హేమలత,మారయ్య,ఎంపిటిసి ధర్మేంద్ర,వైకాపా నాయకులు గోవిందు, మండల కన్వీనర్ ఏరూరు రంగస్వామి, మండల కోకన్వీనర్ హనుమన్న, సొసైటీ చైర్మన్ మల్లికార్జున,జిల్లా కార్యదర్శి రామ్‌భీమ్ నాయుడు,సర్పంచ్ గోవిందరాజులు,మాజీ సర్పంచ్ కొండా శేఖర్,రాజు, శ్రీధర్, సూర్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అరుతడి పంటలు వేసుకోవాలి

**- జిల్లా సాగునీటి సలహా మండలిలో మంత్రులు**




**నంద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**
ఖరీఫ్ సీజన్‌లో పంటలకు సాగునీటి కాల్వల ద్వారా నీటి విడుదలకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లోని వైయస్‌ఆర్ సెంటనరీహాల్‌లో జిల్లాసాగునీటి మరియు వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, తోగూర అర్థర్, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ సలహాదారు హబిబుల్లా, డిఆర్వో పుల్లయ్య, జిలా ్ల వ్యవసాయ అధికారి మోహన్‌రావు, జలవనరుల శాఖ ఎస్‌ఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురియని కారణంగా నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు అరుతడి పంటలు వేసుకోవాలని, అధికారులు రైతులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో నీరు అధికంగా వస్తే పంటలకు వదులుతామన్నారు. అరుతడి పంటలతో రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టులో కూడ నీరు తక్కువగా ఉన్న కారణంగా రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార ధీక్షలకు తరలొస్తున్న టీడీపీ నేతలు

**కోడుమూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**
టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమ ంత్రి నారా చ ంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గత మూడూ రోజుల పాటు కోడుమూరు పాతబస్టాండు ప్రాంతంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార ధీక్షలకు టీడీపీ శ్రేణులు పోటేత్తుతున్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ ధీక్షల్లో మహిళా టీడీపీ నాయకురాళ్లు కూర్చున్నారు. ఈ ధీక్షలకు సంఘీబావాన్ని స్థానిక జనసేన పార్టీ,ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు. ఇక్కడ జరిగే రిలే నిరాహార ధీక్షలను మాజీ కేంద్ర మంత్రి,టీడీపీ జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షుడు బి.టి నాయుడు,జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోడుమూరు వచ్చి వారి నిరసనను తెలియజేశారు. ధీక్షలో కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ కోట్ల కవితమ్మ, కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న, ఆయా గ్రామాల మహిళా నాయకులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు,గూడూరు మండల టీడీపీ నాయకులు సుధాకరరెడ్డి,కె.ఇ మల్లికార్జున,ఇ.రవీంద్ర,ఎల్.లక్ష్మయ్య శెట్టి, గోపాల్ నాయుడు,ఎల్లప్పనాయుడు,సుందర్‌రాజు,అమడగుంట్ల వెంకటేశ్వర్లు, మాదన్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల్లో చైతన్యం రావాలి.. టీజి భరత్



**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల భవిష్యత్తు బాగుంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. నగరంలో ధర్నా చౌక్ వద్ద టిడిపి అధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో టీజి భరత్ పాల్గొన్నారు. దీక్షకు జనసేన నేతలు సురేష్, అర్షద్‌తో పాటు ఇతర నేతలు సంఘీభావం తెలిపారు. ఈసందర ్బంగా టీజి మాట్లాడుతూ చంద్రబాబును కలిసి వచ్చిన తరువాత జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడిన ప్రతిమాట ఆయన మనసులోనుంచి వచ్చిందన్నారు. చంద్రబాబు అవునంటారో, కాదంటారో పక్కన పెట్టి టిడిపితో కలిసి ఎన్నికల్లో పోటీచేయబోతున్నామని పవన్ కళ్యాణ్ చెప్పెపరిస్థితి వచ్చిందన్నారు. చంద్రబాబును అధారాలు లేకుండా అరెస్టు చేశారని ప్రజలు బాధ పడుతున్నారన్నారు. రాష్ట్రంలో రాజధాని ఎక్కడ అంటే చెప్పె పరిస్థితి లేదన్నారు. తెలం గాణ ప్రతే ్యక రాష్ట్రంకోసం అప్పట్లో ఆ రాష్ట్ర ప్రజలు పౌరుషంతో పోరాడి తెచ్చుకున్నారని మన రాష్ట్రంలో ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అప్పుడే పాలకుల్లో భయం ఉండి సరైన విధంగా నిర్ణయాలు తీసుకుంటారన్నారు. గతంలో ఫోన్ నంబరు అడిగితే చెప్పడానికి ప్రజలు భయ పడేవారని కానీ ఇప్పుడు చంద్రబాబు కోసం సంతకాల సేకరణ చేపడుతున్నామంటే స్వయంగా ప్రజలే వచ్చి సెల్ నంబరు ఇచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు. నాయకులు ప్రజా సంఘాలతో మాట్లాడి జరుగుతున్న పరిస్థితులు వివరించాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ పొందిన వారు ఎంతో మంది పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. సరైన నాయకుడు ఉంటే ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. కర్నూలులో తాను ఎమె ్మల్యే అయితే పరిశ్రమలు తీసకువచ్చి ప్రజలు ఉపాధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ మహిళా కమిటీ అధ్యక్షురాలు మారుతిశర్మ, క్రిస్టియన్‌సెల్ టౌన్ ప్రసిడెంట్ ప్రసాద్‌రావు, టిఎన్‌ఎస్‌ఎఫ్ టౌన్ ప్రసిడెంట్ రాజ్‌కుమార్, రాష్ట్ర బిసిసెల్ మహిళా అర్గనైజింగ్ సెక్రెటరీ సంజీవలక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జీ చంద్రవేఖర్, వార్డు ఇంచార్జీలు గున్నామార్క్, రాజశేఖర్, సురేంద్ర, మనీష్, నాయుడు, బాలు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టరు సమీక్ష

**నంద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 19న డోన్ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లాకలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో సిఎం పర్యటన ఏర్పాట్లపై జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డి, ఏఎస్పీ వెంకట రాముడుతో కలిసి కలెక్టరు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులు పక్కగా పూర్తిచేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతా యుతంగా చేపట్టి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తిచేయాలన్నారు. హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యేప్రదేశం, బహిరంగసభ ప్రాంతాల్లో పారిశుద ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, డిసిహెచ్‌ఎస్ జఫ్రుల్లా, డోన్ అర్డిఓ వెంకటరెడ్డి, సంబంధిత మండల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

# రెవెన్యూశాఖలో.. విఆర్ఓల అవినీతి బాగోతం..!?

**ఆత్మకూరు సెప్టెంబర్15,ప్రభాతవార్త:** రైతన్నలకు ఆన్‌లైన్‌లో పంట పొలాల వివరాలను నమోదు చేసేందుకు రెవెన్యూశాఖ ఎంతో కీలకంగా పనిచేయాల్సి ఉంటుంది. ఈ శాఖలో రైతుల సమస్యలతో పాటు ప్రజా సమస్యలు కూడా పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపైనే ఆదారపడి ఉంటుంది. కుటుంబంలో రేషన్, ఓటరు, ఆధార్, జనన, మరణ, కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాల్సి ఉంది. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటిలో కొందరు విఆర్ఓలు ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు కూడ బెట్టుకున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. గతంలో ఇక్కడా విఆర్ఓగా విధులు నిర్వహించిన కొందరి అక్రమార్కుల అవినీతి బాగోతంపై కొందరు పిర్యాదు చేసిన ఉన్నతాధికారులకు ఎలాంటి చలనం లేకుండా పోతుంది. భూకబ్జాలు రియల్ ఎస్టేట్ మాఫియా కొనసాగించే అక్రమార్కులకే ఈ విఆర్ఓలు పనిచేయడం విశేషంగా మారిందని చెప్పవచ్చు. ప్రస్తుతం రైతులు తమ పంట పొలాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలంటే తప్పని సరిగ్గా మాములు ఇవ్వాల్సిందే నని విఆర్ఓలు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. అవినీతి రహితంగా తీర్చిదిద్దాలనే ఆశయం చివరకు నీరుకారిపోతుందని చెప్పవచ్చు. రెవెన్యూ రికార్డులలో పేరులను చేర్పులు మార్పులు చేస్తు పేదలకు అన్యాయం అక్రమార్కులకు న్యాయం మంటూ ముందుకు వెళ్తూన్న విఆర్ఓల పనితీరుపై ఏకంగా గ్రామ సర్పంచ్‌లే అవినీతి బాగోతాలపై తహశీల్దార్ కార్యాలయంకు వచ్చి వినతిపత్రాలు అందిస్తున్నారు. మరోవైపు విఆర్ఓలు చేస్తున్న అవినీతి బాగోతంపై ఏసిబి అధికారులకు కొని మండలలో పట్టు పడుతున న్నప్పటికి అక్రమాలు చేసే విఆర్ఓలకు ఎలాంటి భయం లేక పేద రైతుల నుంచి కష్టాని దోచుకునే అవినీతి మయంగా విఆర్ఓల బాగోతం కొనసాగుతునే ఉంది.

విఆర్ఓల అవినీతి బాగోతంపై గ్రామ సర ్పంచ్‌లు ఫిర్యాదు... గ్రామీణ ప్రాంతాలలో మిగులు భూములు, మాజీ విఆర్ఓలతో చేతులు కలిపి విచ్చలవిడిగా అవినీతి కొనసాగిస్తున్న తీరుపై ఏకంగా గ్రామ సర్పంచులు మండల తహశీల్దార్‌కు పిర్యాదు చేసే స్థాయికి వచ్చారు. ఇదంతా కేవలం ఒక సామాన్యమైన నిరుపేద రైతుకు గత6నెలల నుంచి తన పొలాని ఆన్‌లైన్‌లో ఎకి ్కంచాలని విఆం ేఓకు ఎన్నిసార్లు విన్నవించిన కాసులు ఇచ్చేవరకు కనుకరించలేదు. చివరకు ఈ విషయంపై ఆత్మకూరు తహశీల్దార్ ఉమారాణికి పిన్నాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి తమ గ్రామం లోజరుగుతున్న అవినీతి బాగోతంపై పిర్యాదు చేసిన జిల్లాలో రెవెన్యూ శాఖ అధికారులకు ఎలాంటి చలనం లేకుండా పోయిందని చెప్పవచ్చు. ఈ అవినీతి బాగోతంలో ఎవరి వాట ఎంత ఉండవచ్చని వారు ప్రశ్నిస్తున్నారు.

విఆర్ఓలు చేసే అవినీతి అక్రమాలపై పోలీసు స్టేషన్‌లలో కేసులు నమోదు...? రెవెన్యూ శాఖలో గ్రామ పరిపాలన అధికారులుగా పనిచేస్తున్న విఆర్ఓలు ప్రతి రోజు తమ జేబులోకి ఏదో ఒక రూపంలో డబ్బులు పడితేనే ఆరోజు వారికి మనశాంతిగాఉంటుందనే విషయాని నిజం చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఓ విఆర్ఓ చేసిన అవినీతి అక్రమాలపై పోలీసు స్టేషన్‌ల కేసు నమోదు చేశారని విమర్శలు అధికంగా వినిపిసుతన్నాయి. ఇందులో విఆర్ఓ పాత్ర కీలకంగా ఉండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూశాఖలో జరుగు తున్న అవినీతి అక్రమార్కుల విఆర్ఓలపై కేసులు నమోదు చేయాలంటూ స్థానిక తహశీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేసిన్నట్లు సమాచారం. ఒకవైపు అధికార పార్టీ నాయకులు మరోవైపు తహశీల్దార్‌లు కలసి అవినీతి విఆర్ఓలపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసిన్నట్లు పట్టణ ప్రజలు జోరుగా చర్చించుకోవడం విశేషంగా మారింది.

**ఆత్మకూరు తహశీల్దార్ ఉమారాణిని ప్రభాతవార్త వివరణ కోరగా...**

ఆత్మకూరు రెవెన్యూశాఖలో విఆర్ఓలు చేసే అవినీతి అక్రమాలపై ప్రజలు పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు ఉన్న విఆర్ఓలపై ఉన్నతాదికారులకు నివేదిక అందించడంలో ముందుంటామన్నారు. రెవెన్యూశాఖలో ఉన్న చట్టాలను చుట్టాలుగా మార్చుకోని అవినీతి అక్రమాలకు పాల్పడుతే క్రిమినల్ కేసులు నమోదు

# రైతన్నలకు ఖరీఫ్ సీజన్‌లో కనికరించని ప్రకృతి

**(తరువాయి)** ఒక్కకారు పంట పొగాకు, కందులు, శనగలు మినుములు వ్యవసాయ బావుల కింద సాగుచేస్తున్నామనీ నాలుగు దఫాలు వర్షాలు వర్షాలు పడితేగానీ రైతన్నలు అశించిన దిగుబడి వచ్చే అవకాశం లేదనీ వర్షాలు పడితేతప్పా ఖరీఫ్‌సీజన్‌లో నష్టపోయిన రైతులకు ఊరట కలుగుతుందనీ లేనిచో ఎకరాకు రెండు కార్లుకలిసి రూ. 50వేల కౌలు దార్లు నష్టపోయే అవకాశం వుందనీ పగిడ్యాల గ్రామానికి చెందిన యువరైతుపెరుమాల సుధాకర్ తెలిపారుఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న సాగుచేసి వర్షాభావపరిస్థితులవల్ల నష్టపోయిన రైతన్నలకు రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించి రైతన్నలను ఆదుకోవాలనీ యువరైతు పెరుమాల సుధాకర్ తెలిపారు.

# చవితికి బొజ్జగణపయ్యలు సిద్ధం..

**(తరువాయి)** ప్రజల నుంచి అత్యాధునిక పోకడలతో తయారీ చేసిన విగ్రహాలనే ఎక్కువ ఆదరణ కనబడుతుండటంతో ఇక హీరో గానూ, విలన్లు మాదిరిగాను వివిధ ఆకారాల్లో తయారీ తప్పటం లేదంటున్నారు.. అయినప్పటికీ నెమలి, ఎలుక, కమలం వంటి పది రకాల్లో మల్టీ కలర్‌లో ఆకర్షణీయంగా తయారు చేసిన విగ్రహాలకు ఎప్పుడూ గిరాకీ ఉంటుందంటున్నారు.. ఇక అసలు విషయానికి వస్తే ఉత్సవాల్లో అంతర్లీనంగా ఉండే ప్రాకృతిక కారకాలు, ఆచార సంప్రదాయాలు, పురాణార్థాలు నానాటికీ తిరోగమనంలో పయనిస్తున్నాయనుటలో సందేహం లేదు.. ఈ క్రమంలోనే ఆర్ఆర్ఆర్, బాహుబలి, స్టీల్, టీకప్పులు, ఇలా గబ్బర్‌సింగ్, స్పైడర్‌మ్యాన్ వంటి వివిధ ఆకారాలలో తయారీ చేసిన గణనాథుల విగ్రహాల తయారీ తప్పటం లేదంటున్నారు.. ఇక స్టీలు పాత్రలు, టీకప్పులు వంటివి ఎన్నో ఉండనే ఉన్నాయి.. శ్రీ తత్వనిధి అనే శిల్ప గ్రంథంలో సవివరంగా వినాయకుని రూపాలు, వర్ణాలు, అలంకారాలపై వివరణలు ఉన్నాయి..

**ప్రారంభమైన సందడి:** బొజ్జ గణపయ్య పండుగ వస్తుందంటేనే పిల్లల సంబరం చెప్పలేం.. ఆడపిల్లలు పూలు వంటి కార్యక్రమాల్లో నిమగ్నమవుతుండగా మగపిల్లలు మాత్రం వినాయక చవితి మండపాలు, పందిరి వేయాలంటూ ఇంటింటికి తిరుగుతూ సందడి చేయటం సదా మామూలే. ఈ సరదా కార్యక్రమాలు అన్ని చోట్ల ప్రారంభమయ్యాయి..

**వినాయకచవితి ఈ నెల 18నే:** వినాయక చవితి పండుగను అసలు ఎప్పుడు జరుపుకోవాలన్న సందేహం ప్రతి ఒక్కరిలోను ఉంది.. కొంత మంది 18వ తేదీ అంటుంటే, మరికొందరు మాత్రం 19నే అంటున్నారు.. అయితే పండితులు మాత్రం ఈ నెల 18వ తేదీ సోమవారం రోజునే వినాయక చవితిని జరుపుకోవాలని స్పష్టం చేసారు.. చంద్రమానం ప్రకారం చవితి తిథి 18వ తేదీనే ఉందని, ఆ రోజు పండుగ జరుపుకోవాలని ప్రధానార్చకులు తెలుపుతున్నారు.. అదే విధంగా 19వ తేది నుంచి 21 రోజుల పాటు స్వయాంభూ కాణీపాకం వరసిద్ధి వినాయక సన్నిధిలో బ్రహోత్సవాలు జరుగుతున్నట్లు వేద పండితులు తెలుపుతున్నారు..

# వైద్య విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

**(తరువాయి)** అందిస్తున్నారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం కోసం ఎన్నో ఒడుదుడుకులను, అడ్డంకులను, తొలగించుకొని జిల్లా ప్రజల చిరకాల వాంఛ నేరవేర్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 52 ఎకరాల్లో రూ.475 కోట్లతో అతి తక్కువ కాలంలోనే నిర్మించిన నంద్యాల మెడికల్ కళాశాల చారిత్రక కట్టడంగా నిలిచిపోనుందన్నారు. 150 మంది విద్యార్థులతో కళాశాల పండుగవాతారణాన్ని సంతరించుకుందన్నారు. నంద్యాల ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో కూడ 300 పడకల నుంచి 500 పడకలకు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. నంద్యాల మెడికల్ కళాశాల శంఖుస్థాపన చేసిన ఏడాది లోపు నిరా ్మణం పూర్తిచేసుకొని వైద్య విద్యార్థుల అడ్మిషన్లు జరిగి క్లాసులు జరుగుతున్నాయన్నారు. పేద విద్యార్థులకు ఈ వైద్య కళాశాల అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముగ్గురు నాటుసారా విక్రేతల అరెస్ట్

**బేతంచెర్ల, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూటుపల్లెలో నాటుసారా విక్రయిస్తున్న ముగ్గురిని శుక్రవారం అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు. గ్రామానికి చెందిన బోయ మద్దమ్మ, బాలరాజు, రాధ దర్గా పరిసరాల్లో నాటుసారా విక్రయిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్ష



**గడివేముల, సెప్టెంబర్15, ప్రభాతవార్త ;** టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలకేంద్రమైన గడివేములలో మండల టీడీపీ కన్వీనర్‌దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రిలే నిరాహార దీక్ష చేశారు. మండలంలోని టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మేము సైతం బాబుతో అంటూ నల్ల రిబ్బన్ ధరించి సైకో పోవాలి... సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నిరసన దీక్షలో పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందనే అక్కసుతో ఓర్వలేకనే సైకో ప్రభుత్వం అభద్రతా భావంతోనే ఈ అక్రమ కేసు బనాయించిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టు అక్రమమని మాజీ ఐఏఎస్ అధికారి రమేష్ వాగ్మూలంతో అర్థమయ్యిందని తెలియజేశారు. 16 నెలలు జైలు జీవితం గడిపిన వ్యక్తి అందరినీ జైలుపాలు చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తల్లిని, చెల్లిని గెంటేయడమేకాకుండా బాబాయికి గొడ్డలిపోటు వేసిన ఈ జగన్‌కు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఓటుతో సైకో ప్రబుత్వాన్ని పారద్రోలి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి కార్యకర్త రాబోయే రోజుల్లో సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మంచాల కట్ట శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల పార్వతమ్మ, బిడుదూరి సీతారామిరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, దుర్వేసి కృష్ణయాదవ్, ఎస్ఏ ఫరూక్, గంగాధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రవణమ్మ, వడ్డు లక్ష్మిదేవి, సుభద్రమ్మ, అనసూయమ్మ, పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, గంజర్ల గణేష్‌రెడ్డి, శివారెడ్డి, ఈశ్వరరెడ్డి, షరీఫ్, దామోదరం నాగశేషులు, ఐటీడీపీ రాజు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

**కౌతాళం, సెప్టెంబర్15, ప్రభాతవార్త ;** మండలంలోని ఎరిగేరి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ సుబ్బరాజు శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రికార్డు, సిబ్బంది వివరాలను పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్‌రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. అనంతరం వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్షపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రూ.40 లక్షలు అంచనా మొత్తంతో నిర్మిస్తున్న నూతన గ్రామ సచివాలయం భవనాన్ని ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్మాణ పనులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ స్కూల్‌లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని హెచ్ఎం విజయకుమారికి సూచించారు. ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈయన వెంట సర్పంచ్ గోవిందు, నాయకులు నీలకంఠరెడ్డి, ధర్మన్న, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.



# వైకాపా అరాచక పాలనను అంతమోదించడానికే జనసేన,తెదేపా అపూర్వ కలయిక..!

**(తరువాయి)** నీతో యుద్ధమే,చంద్రబాబును ఆర్థిక నేరస్తుడుగా చిత్రీకరించడానికి చూస్తావా..నీతండ్రి రాజశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు నాకేసావు,తామరాకు మీద నీటి బొట్టు అంటని రీతిగా చంద్రబాబుకి అవినీతి మరక అంటదని తెలిపారు. సూరం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆరంభంలో ప్రజావేదిక కూల్చడం ద్వారానే వైకాపాకు పతనం ఆరంభమైందని,రాజకీయ పరమైన కక్షతోనే మా నాయకుడిని ఇరికించారని, రాబోయే ఎన్నికల్లో గెలవలేమని తెలిసి రాష్ట్రంలో వైసిపి అరాచకానికి పాల్పడుతుందని వ్యాఖ్యానించారు. జనసేన మల్లప్ప మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి సంస్కరణల పేరుతో వ్యవస్థలను సర్వనాశనం చేసుకుంటూ వస్తుందన్నారు. నాటి నుండి సేనాని స్ఫూర్తితో వైకాపా పైశాచిక రాక్షసపాలన పట్ల నేటివరకు వేలెత్తి చూపించింది జనసేన అన్నారు. ఆంధ్రప్రజలు జగన్1.0చూశారు..2.0చూశారు..మూడో భాగం చూడబోరు, చూడదలుచుకోవడం లేదన్నారు. దేశంలో పిచ్చిపిచ్చి(మద్యం) థర్డ్ క్లాస్ మందులమ్మే రాష్ట్రమేదైనా ఉందంటే అది మనదేనని,పక్క రాష్ట్రాలలో రూ.10లు తక్కువ దొరికే డీజిల్,పెట్రోల్ మన దగ్గర దొరకదు,కరెంటు బిల్లులతో జేబులకు చిల్లులు,చెత్తపై పన్నులు,దేశంలో ఎక్కడాలేని విధంగా అధికమొత్తంలో వాహనాలకు గ్రీన్ ట్యాక్సులు ఇలా విచిత్రమైన పన్నులేకాకుండ మాట్లాడితే దాడులు,ప్రశ్నిస్తే కేసులు,బటన్లు నొక్కుతున్నాం నొక్కుతున్నాం అంటారు ఎవరికి కావాలయ్యా మాజీ బటన్లు పదివేళ్లతో దోచుకుంటూ ఒకవేలితో బటన్లు నొక్కుతున్నారని మండిపడ్డారు. బాబు అరెస్టు వెనుక వైకాపా హస్తం లేదంటున్నారు. సిబిఐ సెంటర్ పరిధిలో ఉంటుందా..?స్టేట్ పరిధిలో ఉంటుందా..ఆమాత్రం తెలియని వైకాపా నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టేస్తుంటారని సింగల్,సింగల్ అంటూ సంకలు గుద్దుకుంటున్నారని..మీ పవన్ ప్యాకేజ్..ప్యాకేజ్ అంటూ శునకానందంతో చెబుతారని..అవును మా నాయకుడు కూటమితో వచ్చే ఎన్నికల్లో మీ ఓటమితో ఆంధ్ర ప్రజానీకానికి సరికొత్త పార్సల్ ప్యాకేజ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కాస్కోండి అంటూ సవాల్ విసిరారు. తండ్రి,తనయుడు చేసిన అవినీతికి గతంలో తనయుడు జైలులో మగ్గారు,సానుభూతితో ఒక్క అవకాశం అంటూ లెక్కలేనన్ని హామీలు,వాగ్ధానాలు ఇచ్చి మొసలి కన్నీరు కార్చి గెలిచారని ఈప్రభుత్వంలో జగన్ చేసిన అవినీతి,అక్రమాలు,దౌర్జన్యాలకు ఎవరు భాధ్యులవుతారు పాపం పసివాడిని చూసి తల్లి,చెల్లి కూడా భయమేసి వెళ్లిపోయారన్నారు. ఇక మిగిలింది వైకాపా శ్రేణులేననేది గ్రహించాలన్నారు. ఇప్పటికైనా వ్యక్తి భజన వీడి వాస్తవాలను గ్రహించండి మీ భయమే మా ఆయుధం కొడతాం బలంగా కొట్టేస్తాం చూడండి,చూస్తూ ఉండండి మీ పతనానికి ఆంధ్రప్రజలు సంకల్పబలంతో ఎదురు చూస్తున్నారన్నారు. అలాగే ఇచ్చిన వాగ్ధానాలు నాలుగున్నరేళ్లు దాటినా,ఆదోనికి వరాల జల్లులు కురిపించినా అభివృద్దిలో కుంటుపడిన ఆదోని నియోజకవర్గం అనేక సమస్యలు,అవినీతి,అరాచకాలపై జనసేన,తెదేపా కలిసి నేటి నుండి ప్రశ్నిస్తాయని తెలుగుతమ్ముళ్లకు,జనసైనికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి,రంగస్వామి నాయుడు,బుద్దారెడ్డి,మాజీ కౌన్సిలర్ రామచంద్రప్ప,మైనార్టీ నాయకులు ఫకృద్దీన్, సొదీరవూఫ్,జనసేన పట్టణ అధ్యక్షుడు రేణువర్మ,నెల్లిబండ రాజశేఖర్,చిరుత రాజశేఖర్ జనసేన,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానికి మద్దతు పలికిన జనసేన అధినేత పవన్ కల్యాణ్



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన్నప్పటి నుంచి రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా అరాచక పాలన జరుగుతుందని నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత ్వ పరిపాలనను గమనించి ధర్మానికి మద్దతు పలికిన జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కల్యాణ్ టీడీపీకి మద్దతు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని ఇందుకు పవన్ కల్యాణ్‌కు టంగుటూరి శీనయ్య, ఆర్.సి.నాగిరెడ్డి, టీడీపీ నాయకులు షేక్షావలిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులకు టీడీపీ సముచిత స్థానం కల్పించి మంచి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు కూడా జనసైనికులు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే రాబోయే ఆరు నెలల్లో రా ష్ట్రంలో మంచి జరుగుతుందని మంచి సమర్థుడు,మంచి నాయకుడిని ఈ రాష్ట్రానికి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు. త్వరలోనే ఆయన కడిగిన ముత్యంవలె బయటకు వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నూతన కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షుని ప్రమాణ స్వీకారం



**కర్నూలు విద్య, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షుడు కూనగిరి నీలకంఠ తెలిపారు. కర్నూలు జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా నియమితులై పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కరువు ఎక్కువగా ఉందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతే ్యక దృష్టి పెట్టి వలసల నివారించేందుకుచర్యలు తీసుకోవాల న్నారు. బిజెపి పార్టీ ప్రజల పక్షాన ఉంటూ సమస్యలపై పోరాటాలుచేస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని కునిగిరి నీలకంఠ తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు రామస్వామి, సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య, నాయకులు కాళింగి నరసింహ వర్మ డా.పార్థసారథి, రంగసా ్వమి, సందడి సుధాకర్, విట్టా రమేష్, మహిళా మోర్చ నాయకురాలు మాలతి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సత్కారం

**- ఇంజనీర్ల సేవలు మరువలేనివి**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్15, ప్రభాతవార్త ;** ఆదోని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఇంజనీర్ల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో నీతిపరులైన నిజాయి తీపరులైన ఇంజనీర్లను సత్కరించడం లయన్స్ క్లబ్ ఆనవాయితీగా పెట్టుకుంద న్నారు. ప్రతి సంవత్సరం ఎంతో కొంతమంది ఇంజనీర్లను సత్కరిస్తున్నట్లు వారు చెప్పారు. లయన్స్ క్లబ్ సభ్యుడు అయిన మల్లికార్జునగౌడ్, విశ్రాంత ఇంజనీర్ చేసిన సేవలకు లయన్స్ క్లబ్ వారు ఘనంగా సత్కరించామన్నారు. ఇంజనీర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, రీజియన్ చైర్మన్ ప్రసాద్‌రావు, అధ్యక్షుడు ధర్మారెడ్డి, కోశాధికారి శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొరను రక్షించుకుందాం

**చాగలమర్రి, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** భూమిచుట్టు ఉన్న ఓజోన్ పొరను రక్షించుకుందామని జిల్లా రిసోర్స్‌పర్సన్ నాగేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిని అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పై ఉందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం చాగలమర్రి పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయునీలు రామలక్ష్మి, వసంత, కాశమ్మ, వైదేహి విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు భారతీయ జనతాపార్టీ కార్యాలయం ప్రారంభం

**నంద్యాల సిటి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** నేడు నంద్యాల పట్టణంలో భారతీయ జనతాపార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు డా.బైరెడి శబరి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో టిటిడి రోడ్డులో విమార్టుమాల్ పక్కన ఉదయం 10 గంటలక కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కార్యకర్ ్తలు పట్టణ ప్రజలు ఈకార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# వైకాపా మండల అధ్యక్షునిగా సుధాకర్‌రెడ్డి నియామకం



**కొత్తపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త;** కొత్తపల్లి మండల వైకాపా అధ్యక్షునిగా కె.సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డిసిద్ధార్థరెడ్డి ఆశీస్సులతో ఈ పదవి వచ్చిందన్నారు. నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండ మండలంలో పార్టీబలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. మండల వైకాపా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా కె.సుధాకర్‌రెడ్డి కి పలువురు మండల వైకాపా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నందమూరినగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారం



**నంద్యాల సిటి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ శివారులో ఉన్న నందమూరి నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరించడానికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సహకారంతో పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా తెలిపారు. 38వార్డులో ఉన్న నందమూరినగర్‌లో గత కొన్ని సంవత ్సరాలుగా పైపులైన్ పూర్తిస్థాయిలో లేకపోవడంతో వార్డు కౌన్సిలర్ సావిత్రమ్మ తమ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. దీంతో నంద్యాల మున్సిపాలిటిలోని సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించి పైపులైన్‌నిరా ్మణం చేపట్టినట్లు చైర్మన్ మాబున్నిసా తెలిపారు. సమారు 540 మీటర్ల అడుగులు చేపట్టె ఈపైపులైన్ పనుల వల్ల సుమారు వంద కుటుంబాలకు లబ్ధిజరుగుతుందన్నారు. దీంతో తమ వార్డుకు నిధులు కేటాయించడంతో ఎమ్మెల్యే శిల్పాకు చైర ్మన్ మాబున్నిసాకు వార్డు కౌన్సిలరు సావిత్రమ్మ, వైకాపా వార్డు ఇంచార్జీ రమణలు ప్రతే ్యకంగా అభినందనలు తెలిపారు. ఆతరువాత పైపులైన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

# 'శ్రీకృష్ణుడి నామస్మరణతో మార్మోగిన కొలిమిగుండ్ల ..'

**- వైభవంగా దేవ దేవుడి పల్లకీ ఉత్సవం ..**



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల దేవ దేవుడైన శ్రీకృష్ణ పరమాత్ముడి నామస్మరణతో మార్మోగింది. శుక్రవారం శ్రీక్రిష్ణాష్టమి వేడుకల్లో బాగంగా త్రైతసిద్ధాంతం, ప్రభోధ సేవాసమితి, ఇందూజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్ముడి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలం వద్ద 6వ తేది శ్రీక్రిష్ణామి వేడుకలను పురస్కరించుకొని శ్రీకృష్ణుడి ప్రతిమను ప్రతిష్టించారు. సుమారు పది రోజుల పాటు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శుక్రవారం పల్లకీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్ల ఎస్ రమేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఉలువల నరసింహుడు, మీర్జాపురం బాలహుశేనినాయుడు తదితరులు శ్రీకృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌రెడ్డికి ప్రభోధ సేవాసమితి సభ్యులు రామక్రిష్ణారెడ్డి, పిఎంహెచ్ నాయుడు, బాబు, బాలు తదితరులు భగవద్గీత పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీతను అనుసరిస్తే మనిషి జీవితం ధన్యమవుతుందన్నారు. శ్రీకృష్ణుడు పల్లకీ సేవలో పాల్గొనడం ఆనందంగా వుందని అన్నారు. అనంతరం ప్రత్యేక పూలతో అందంగా అంకరించిన పల్లకీలో శ్రీకృష్ణుడు ప్రతిమను వుంచి గ్రామ పుర వీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా డప్పు వాయిద్యాలు, మేళాతాలలు, భగవద్గీత ప్రవచనాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, శ్రీకృష్ణ పరమాత్ముడి జేజేల కనులపండువగా ఊరేగింపు సాగింది. గ్రామ ప్రజలు పల్లకీ ఉత్సవంలో పాల్గొని, స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరి, అశోక్, భూపాల్, మధు, నవీన్ పలువురు త్రైతసిద్ధాంతం సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సమావేశల్లో ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి



**మహానంది, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఎస్సీవర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ఎమార్పీఎస్ జిల్లా నాయకులు నరసింహులు, వెంకటసుబ్బయ్య, పూల వెంకటసుబ్బన్నలు డిమాండ్ చేశారు. మహానందిలోని తహశీల్దార్‌కార్యాలయం నందు శుక్రవారం రిలేనిరాహారదీక్షలు ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు ఈ నిరాహారదీక్షలు చేపట్టినట్లు పూల వెంకటసుబ్బన్న తెలిపారు. గతంలో బిజెపి ప్రభుత ్వంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీవర్గీకరణ చేస్తామని చెప్పి 8 సంవత ్సరాలు అయినప్పటికి వరీ ్గకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నారన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో బిజెపిని గద్దెదింపుతామన్నారు. అలాగే మాదిగ ఉప కులాలకు ఎస్సీవర్గీకరణ బిల్లు ఈసమావేశాల్లో ప్రవేశపెట్టి ఇచ్చినహామిని నిలబెట్టుకోవాలన్నారు. సాయంత్రం దీక్ష విరమణ అనంతరం తహశీల్దార్ జనార్ధన్‌శెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈకార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సరవయ్య, శివకుమార్, నాగేశ్వర్‌రావు, ఈశ్వరయ్య, రవికృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిమాతకు శుక్రవారం పూజలు



**బనగానపల్లె, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాతకు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో శ్రీ చౌడేశ్వరిమాతకు విశేష అలంకరణలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ఇతర పూజలను నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీ చౌడేశ్వరిమాతను దర్శించుకున్నారు. ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్య ంలో అర్చకులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు శ్రద్ధతో నిర్వహించారు. సాయంకాలం పల్లకిసేవ భక్తులతో కలిసి నిర్వహించారు.

# ఎల్లార్తి ఈఓపై చర్యలు తీసుకోండి

**హొళగుంద, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**

ఎల్లార్తి హజరత్ షేక్షావలి, షాషావలి దర్గా ఈఓపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం భక్తులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ షేక్షావలి, షాషావలి దర్గాకు ప్రతి గురువారం, అమావాస్య సమయంలో భక్తులు వేలసంఖ్యలో తమ మొక్కుబడులు చెల్లించుకునేందుకు వస్తుంటారన్నారు. అయితే భక్తులకు ఎలాంటి భద్రత లేకుండా ఈఓ వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ముఖ్యంగా మహిళలు వేసుకున్న బంగారు నగలు దొంగలు దోచుకుంటున్నారని దర్గా ఈఓకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎల్లార్తి దర్గా ఆవరణలో చాలా దొంగతనాలు జరిగాయని ఒక్కసారి కూడా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ పట్టించుకోకుండ ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ప్రతి గురువారం, అమావాస్య రోజున పోలీసు బందోబస్తు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. గతంలో ప్రతి గురువారం, అమావాస్య రోజున పోలీసులు బందోబస్తు నిర్వహించేవారని ఎలాంటి దొంగతనాలు జరుగకుండ పోలీసులు తగు చర్యలు చేపట్టేవారన్నారు. కానీ దర్గా ఈఓ కేవలం దర్గాకు వచ్చే ఆదాయానికే పరిమితమై భక్తులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈఓ దర్గాకు వచ్చే ఆదాయాన్ని దోచుకుంటున్నారని ఎన్నోసార్లు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరినా పోలీస్ వారితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడం జరిగిందన్నారు. తక్షణమే దర్గా ఈఓపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



**చాగలమర్రి, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు తండా గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడివో మహబూబ్ దౌలా, ఎంఈవో న్యామతుల్లాలు శుక్రవారం తనిఖీ చేసి పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే భోజనం మెనూ ప్రకారం నాణ్యమైనదిగా ఉండాలని సూచించారు. అనంతరం అక్కడ జరుగుతున్న నాడునేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ కొండారెడ్డి, హెచ్ఎం ఉసేన్‌పీరా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏడీగా బాధ్యతలు చేపట్టిన ఖాజావలి



**పత్తికొండ, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** పత్తికొండ విద్యుత్ ఏడీగా ఖాజావలి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన దేవనకొండ మండలంలో ఏఈగా పనిచేస్తున్న ఖాజావలిని పదోన్నతి పొంది పత్తికొండకు ఏడీగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఘనంగా విద్యుత్ సిబ్బంది స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. ప్రస్తుతం ఏడీగా పనిచేస్తున్న రామకృష్ణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఖాజావలి బాధ్యతలు స్వీకరించారు. పత్తికొండ ఏఈ నారాయణస్వామి నాయక్, మద్దికెర ఏఈ, తుగ్గలి ఏఈలు, పత్తికొండ టౌన్ లైన్ఇన్‌స్పెక్టర్ చెన్నయ్యలు బదిలీ పై వచ్చిన ఏడీ ఖాజావలికి బదిలీ పై వెలుతున్న రామకృష్ణలను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మన్న, మహేశ్వరరెడ్డి, రఫిక్, ఏవన్ కాంట్రాక్టర్లు పందికోన శ్రీనివాసులు, చెన్నమ నాయుడు, వెంకటేష్ నాయక్‌లు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## నేడు యాగంటిలో టెంకాయల వేలం

**బనగానపల్లె, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం యాగంటి క్షేత్రంలో ఈనెల 16వ తేదిన టెంకాయల వేలం నిర్వహించనున్నట్లు ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. 16వ తేది శనివారం ఉదయం 10గంటలకు ఆలయ ఆవరణంలో టెంకాయల వేలం నిర్వహిస్తామని ఔత్సాహికులైన వ్యక్తులు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చునని ఈవో తెలియజేశారు.

## డ్రై డే ఫ్రైడ్ కార్యక్రమంపై అవగాహన



**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** శరీన్‌నగర్‌లో వున్న ఉద్యోగనగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని రాష్ట్రీయ బాలస్వాస్థ కార్యక్రమ అధికారిణి హేమలత తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వాధులవంటివి ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు తమ ఇళ్ళచుట్టు పక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఇళ్ళ చుట్టు పరిసరాల్లో పాత వస్తువులపైన టైర్లు, డ్రమ్ములు, పగిలిన కుండలు వాటిపై నీరు నిల్వలేకుండా చూసుకోవాలని తెలిపారు. ఓవర్‌హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, దోమలు రాకుండా కీటికీలు, బయట తలుపులకు మేషెల్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలు తమ శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే విధంగా దుస్తులు ధరించాలని నిద్రించే సమయంలో దోమతెరలు ఉపయోగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఆరోగ్యకార్యదర్శి చందన, ఆశా కార్యకర్త, ప్రాజెక్టునిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర విశిష్టమైంది

**-లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో జాతీయ ఇంజనీర్‌ల దినోత్సవం**



**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర విశిష్టమైందని లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యుడు ఇంజనీరు డి రామన్న పేర్కొన్నారు. శుక్రవారం భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నంద్యాల లయన్స్‌క్లబ్ అధ్వర య్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిట్టం వెంకట సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన ఈకార్యక్రమం నిర్వహిం చారు. కార్యక క్రమంలో ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రాంమోహన్, డా.గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలను వివరించారు. ఇంజనీర్లు లేనిదే అభివృద్ధి లేదని పేర్కొన్నారు. ఈనాడు అధునిక టెక్నాలజీలో వంతెనలు, వంద అంతస్థుల భవన నిర్మాణాలు కూడ ఇంజనీర్ల ప్రగతికి గుర్తింపులు అన్నారు. భవిష్యత్తు భారత దేశంలో ఇంజనీర్ల పాత్ర అనే అంశంపై పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పోటీలు నిర్వ హించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఇంజనీరు రాంమోహన్, మల్లిఖార్జున, రఘునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేష్, శివచంద్రా రెడ్డిలను సత్కరించారు. క్లబ్ కార్యదర్శి సోమేసుల నాగరాజు, కోశాధికారి మామిళ్ళ నాగరాజు. సుధీర్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రామన్న, మల్లిఖార్జున, అశోక్‌కుమార్, మల్లేశ్వరప్ప పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**నంద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** భారత రత్న మోక్షగుండం విశేశ్వరయ్య జయంతిని పురష్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈనాడు ప్రతినిర్మాణంలోను ఇంజనీర్ల పాత్ర విశిష్టమైందనా న్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు వివరించారు. ఇంజనీర్ల పాత్ర చాల గొప్పదని ప్రతి కట్టడం నాణ్యతతో పాటు నిర్మాణాలు కూడ వీరికనుసన్నల్లోనే జరుగుతాయని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహార్ మాట్లాడారు. ఇంజనీర్ల విభాగపు నంద్యాల జిల్లా ప్రసిడెంట్ మనోహార్, జనరల్ సెక్రెటరీ ఉమా కాంతరెడ్డి, సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ రైలు ప్రయాణంలో ముందర వంతెన నుంచి శబ్దాలను బట్టి ఇంజనీరు రైలును అపివేసి వందల ప్రాణాలు కాపాడిన ఇంజనీర్ వల్లే సాధ్యమయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

**:- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ**



**ఆలూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ఈ నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన దీక్షలు ఈ నెల 10వ తేదీ నుండి 22వరకు నియోజకవర్గ కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఎస్‌సి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ అధికారం చేపట్టి పదేళ్ల గడుస్తున్నా హామీని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి వర్గీకరణ పట్ల సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. నాడు కడప ఎంపిగా ఉన్న జగన్ ఎస్‌సి వర్గీకరణను సమర్థించి కేంద్రానికి లేఖ రాసిన ఆయన నేడు పట్టించుకోకపోవడం మాదిగలను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఈ నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా అన్ని రాజకీయ పార్టీలు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎస్‌సి వర్గీకరణను విస్మరించే పార్టీలకు 2024ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పి మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ, హాలహర్వి మండల సీనియర్ నాయకులు ఉచ్చురంగప్ప మాదిగ, హొళగుంద మండల అధ్యక్షులు హెబ్బటం పక్కీరప్ప మాదిగ, గూళ్యం ఎంపిటిసి మల్లి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలరాజు మాదిగ, బిలేహాల్ మల్లి మాదిగ, మహిళా సమైఖ్య నాయకురాలు ఉలిగమ్మ, పెద్ద గంగమ్మ, చిన్నగంగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా ఆలూరు డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ బసవనగౌడ్‌లు తమ మద్దతు తెలిపారు.

## మాదిగలను విస్మరిస్తే పతనం తప్పదు



**ఆస్పరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహించి మాదిగలను విస్మరిస్తే పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సంజప్ప మాదిగ, మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల ఇంచార్జ్ చిన్న సంజన్న మాదిగలు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆస్పరి పట్టణం నందు ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శుక్రవారం మాదిగల నిరసన దీక్షలను మూడోరోజు ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక ఏబిసిడి వర్గాకరణ సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో హాలిగేర గ్రామ నాయకులు రామాంజినీ, పరుశురాముడు, నరసప్ప, లక్ష్మన్న, ఆంజనేయ మాదిగ, గిరిబాబులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, పూజారి మహానంది, తాయన్న, కోదండ రాముడు, హనుమంతు, శివ, రంగస్వామి, తిప్పన్న, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు ఎనలేనివి



**కల్లూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రపంచానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు ఎనలేనివని ప్రపంచంలో నిర్మాణాల రూపకల్పనలో ఆయనకు ఆయనే సాటి అని ఐజెకె ఇంజనీరింగ్ అకాడమి మేనేజింగ్ డైరెక్టరు టి పద్మజ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని బిర్లా కాంపౌండ్ ఐజెకె ఇంజనీరింగ్ అకాడమీ అధ్వర్యంలో అకాడమి ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అధ్యక్షతన మేనేజింగ్ డైరెక్టరు టి పద్మజ విద్యార్థులతో కలిసి ఇంజనీరింగ్ దినోత్సవాన్ని పురష్కరించుకొని గాయత్రి ఎస్టేట్ క్లాక్ టవర్ ఇంజనీరింగ్ ప్రధాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఇంజనీరింగ్ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈసందర్భంగా టి పద్మజ మాట్లాడుతూ ఇంజనీరింగ్ దినోత్సవం సందర్భంగా ఐజెకె ఇంజనీరింగ్ అకాడమి తరుపు దేశానికి గొప్ప సేవలు అందిస్తున్న ఇంజనీర్స్‌కు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం 2019 సెప్టెంబరు 2వ తేదిన ఐజెకె ఇంజనీరింగ్ అకాడమీ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 5వ సంవత్సరంలోకి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇటీవల గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న చంద్రయాన్స్ కోసం శ్రమించిన ఇంజనీర్స్ అలాగే దేశానికి గొప్ప అర్థిక పురోగతిని సాధిస్తున్న ఇంజనీర్స్ అందరికి అభినందనలు తెలిపారు. మా ఐజెకె ఇంజనీరింగ్ అకాడమి ద్వారా బిటెక్, డిప్లమా, ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్ గేట్, ఈసెట్, ఐఐటి, జెఈఈ, ఎంసెట్ సాఫ్టేర్ కోర్సులు ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ లాంటి కోచింగ్ ఇచ్చి గొప్ప ఇంజనీర్స్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. భవిష్యత్తులో ఎంసెట్‌లో సైతం స్టేట్ లెవెల్లో మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. ఎంసెట్ నుంచి ఎంటెక్ వరుకు అన్ని వసతులు కల్పిస్తు విద్యార్థుల భవిష్యత్తును తీరి ్చదిద్దేలా కృషిచేస్తుందన్నారు. ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా సిద్ధం కావాలని ఆమె తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ ఐజెకె అకాడమీలో ఉపాధ్యాయులు మంచి శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాములు, ఐటి మేనేజరు రహమతుల్లా, మార్కెటింగ్ మేనేజరు రామాంజి, స్టూడెంట్ కౌన్సిలర్ సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ అవినీతి మరకను చంద్రబాబుకు అంటించాలని కుట్రలు



**నందికొట్కూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న అవినీతి మరకను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు అంటించాలని కుట్రలు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పట్టణంలోని అల్లూరు రోడ్డులో బాబుతో నేను అంటూ సంతకాలు చేసి సామూహిక రిలే నిరాహార దీక్షలు దీక్షలు చేపట్టారు. ఈ సంధర్భంగా పార్టీ రాష్ట్ర పరిశీలకుడు దేవళ్ళ మురళీ, టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయసూర్య మాట్లాడుతు రాష్ట్రంలో చంద్రబాబుకు, నారా లోకేష్‌కు వస్తున్న ప్రజాధరణ చూచి జగన్ భయపడి ఇక తనకు ఓటమి తప్పదని నిర్ధారణకు వచ్చి చంద్రబాబును ఎలాగైన ఇరికించాలని ముఖ్యమంత్రి, ఆయన మంత్రి వర్గ సభ్యులు కుట్రలు చేసి 2021లో స్కిల్ స్కాం జరిగింది అంటూ అక్రమ అరెస్టులకు పాల్పడడ్డారని దీనిని ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూన్నారని రానున్న 2024 ఎన్నికల్లో తగిన రీతిలో జగన్‌కు బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని వారు తెలిపారు. తన పాలన పూర్తి కావస్తున్న రాష్ట్రంలో కూల్చడం, అక్రమ కేసులు పెట్టడం తప్ప ఆయన చేసింది ఏమిలేదని జగన్ చేష్టలతో రాష్ట్ర అభివృద్ది 30ఏళ్ళ వెనక్కి వెళ్ళిందని వారు విమర్శించారు. సి.యం.జగన్ పోలీసుల, అధికారుల అండతో ఏమైన చేయవచ్చునని భావిస్తున్నాడని అందులో భాగంగానే ఏమిలేని స్కిల్ స్కాం అంటు చంద్రబాబును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారన్నారు. మచ్చలేని నాయకుడిగా చంద్రబాబు బయటికి వస్తాడని వారు ధీమా వ్యక్తం చేశారు. సాయంత్రం పార్టీ నాయకులు గౌరు వెంకటరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు ఓబుల్‌రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, న్యాయవాది జాకీర్‌హుశ్శేన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యాక్షులు మద్దిలేటి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**హాలహర్వి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** గ్రామాలలో ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కుమార్ అన్నారు. శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై విరుపాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వాలంటరీలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నెలరోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ రోహిణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పట్ల స్పందించే సంఘం ఎస్‌టియు



**పత్తికొండ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** హిందీ టీచర్లకు పనిభారం తగ్గించాలని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్లు కుంపటి నారాయణ, కొత్తపల్లి సత్యనారాయణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ మోహన్‌రెడ్డి, బలరాముడులు అన్నారు. శుక్రవారం రెండోరోజు స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టియు) మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఉన్నత పాఠశాలల్లో 1200,1300 మంది పిల్లలకు హిందీని కేవలం ఒక టీచర్ భోదించడం వల్ల హిందీ టీచర్లకు పనిభారం ఎక్కువై ఒత్తిడికి గురై చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, ఇక్బాల్, హుసేన్, హుల్తెన్న, జయచంద్ర, చెన్నకేశవరావు, మండ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లక్ష్మన్న, కృష్ణమూర్తి, తిప్పన్న తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**దేవనకొండ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి సాయిబాబా సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమం ప్యాలకుర్తి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్నచోట దోమలు వ్యాప్తి చెంద కుండ డిడిటి మందును పిచికారి చేయించామన్నా రు. గతంలో డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతంలో డ్రైడే కార్యక్రమంనిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎంపిహెచ్ఈఓ రంగస్వామి, ఏఎన్ఎం దుర్గ పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలం వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులుగా పుల్యాల నాగిరెడ్డి



**పగిడ్యాల, సెప్టంబరు 15, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాప్‌చైర్మన్, రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి యువజనవిభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆశిస్సులతో ఎంపికైనట్లు వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి శుక్రవారం సాయంత్రం తెలిపారు. పుల్యాల నాగిరెడ్డి జెడ్పీటిసిగా పనిచేశారు. అయన సతీమణి పుల్యాల దివ్య గతంలో మండల అధ్యక్షురాలుగా పనిచేసిన అమె ప్రస్తుతం జెడ్పీటిసిగా పనిచేస్తున్నారు. మండలానికి పుల్యాల నాగిరెడ్డి చేసిన సేవలన గుర్తించి సిఎం జగన్మోహన్‌రెడ్డి, ఎపి శాప్ చైర్మెన్ మండల అధ్యక్షులుగా ఎంపికచేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడుగా ఎంపికైన పుల్యాల నాగిరెడ్డిని ఆయన సతీమణి జెడ్పీటిసి పుల్యాల దివ్యను కలిసి బొకేను అందజేసి పూలమాలలతో సన్మానంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, వైఎస్ఆర్‌సిపి నాయకులు భాస్కరెడ్డి, పెరుమాల సుధాకర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను మోడల్‌స్కూల్ నందు ఏర్పాటు చేయాలి



**మహానంది, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మహానంది మండలం తిమ్మాపురం నందు ఏపీ మోడల్‌స్కూల్ నందు పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మహానంది మండల టిడిపి నాయకులు ఉల్లి మధు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉల్లి మధు మాట్లాడుతూ గతంలో ఉన్న తిమ్మాపురం జడ్పీ స్కూల్‌లో పోలింగ్ బూత్ అక్కడే ఉండేది అక్కడికి వెళ్లడానికి వృద్దులు, మహిళలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా అబ్బీపురం గ్రామానికి చెందిన రెండు బూత్‌లు, పుట్టపల్లి గ్రామానికి ఒక బూత్ అక్కడే ఏర్పాటు చేయడం ద్వారా మూడు గ్రామాల ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి తీవ్ర ఇబ్బదులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తహశీల్దార్ దయచేసి తిమ్మాపురం గ్రామానికి చెందిన 189,190,191,192 బూత్‌లను ఏపీ మోడల్ స్కూల్ నందు ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**తుగ్గలి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపాయి ఖర్చు లేకుండ ప్రతి కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని బొందిమడుగుల సచివాలయ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి జల్లా సుంకన్నలు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ సచివాలయంలో ఎంపిడిఓ సావిత్రి, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఏఎన్ఎం, ఆశావర్కర్లు, వాలంటరీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్ష బుక్‌లెట్‌ను వారికి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30 నుండి అక్టోబరు 20వ తేదీ వరకు జగనన్న సురక్ష పథకం తరహాలోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నెలరోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపు కంటే 15రోజులు ముందు పిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశాలు, వాలంటరీలు తమకు కేటాయించిన ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అనారోగ్యంగా ఉన్న వారి వివరాలను నమోదు చేసుకుని అవసరమైన వారికి టోకెన్లను జారీ చేసి వైద్యశిబిరానికి తరలించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అనారోగ్యంగా ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వాలంటరీలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పోషణతో తల్లికి బిడ్డకు బలం..



**కోసిగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ప్రత్యేక పోషణ అందించడం ద్వారా తల్లికి, బిడ్డకు బలం పెరుగుతుందని, సహజమైన పోషకాలు కూడిన పదార్థాలను వినియోగించుకోవాలని ఎంపీపీ లవకుశ ఈరన్న అన్నారు.. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక మొదటి సెక్టర్ పరిదిలో అంగన్‌వాడి కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు, పసి పిల్లలకు బాల సంజీవిని పథకం కింద పౌష్టికాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ విజయకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, ఉరుకుంద ఈరన్న బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న మాట్లాడుతూ సాధారణ కేటగిరి జనాభాలో గర్భిణీ, బాలింత స్త్రీలు, అలాగే 6 సంవత్సరాల లోపు పిల్లల పోషణ స్థితి మెరుగుదలకు అదనపు పోషకాహారం అందించే ప్రత్యేక పోషణా కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు.. ముఖ్యంగా రక్త హీనత, హైరిస్క్‌తో ఉన్న గర్భిణీ స్త్రీలకు, రక్త హీనతతో ఉన్న బాలింతలు ఈ పథకం వర్తిస్తుందన్నారు.. అనంతరం సూపర్‌వైజర్ విజయకుమారి మాట్లాడుతూ 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు రోజు గుడ్డు, 100 మి.లీ పాలు నెలలో 25 రోజులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.. దీనికి తోడు బాల సంజీవిని కింద కొర్రలు, బెల్లం, వేరువనగ చిక్కిలు, ఎండు ఖర్జూరం ఇస్తున్నట్లు తెలిపారు.. అనంతరం గర్భిణీలకు, బాలింతలకు బాల సంజీవిని కింద పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, అంగన్‌వాడి టీచర్లు హెప్సిబారాణి, పద్మ, మద్దమ్మ, సువర్ణకుమారి , శశిరేఖ, మణి, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు..

## పార్టీ కోసం కష్టపడతాం



**- వైఎస్సార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాముడు**

**మిడుతూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రజా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని నంద్యాల జిల్లా వైఎస్సార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కురువ రాముడు అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి ఆశీస్సులతో నూతనంగా నన్ను ఎంపిక చేసిన వైఎస్సార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి న్యాయం చేస్తానంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రజా సంక్షేమ పథకాలే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.

## నేడు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రీ-బిడ్ అవగాహన సదస్సు



**ఆదోనిలీగల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త ;** ఆదోని బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న 6,292 చదరపు గజాల ఖాళీ స్థలంలో 15 సంవత్సరాల కాల వ్యవధితో అద్దె ప్రాతిపదికన లీజుకు ఇవ్వడానికి టెండర్లు పిలిచామని జిల్లా ప్రజారవాణా అధికారి ఉత్తర్వులు జారీ చేశారని ఆదోని డిపో మేనేజర్ రఫిక్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తి గల వారు టెండర్ ఫారంను ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు డబ్ల్యూడబ్ల్యూ డాట్ ఏపీఎస్ఆర్‌టీసీ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోపు కడపలోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫీసులో దాఖలు చేయాలన్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు ఓపెన్ చేయనున్నట్లు చెప్పారు. ఈ టెండర్ ప్రక్రియ పై చర్చించేందుకు ఔత్సాహిక వ్యాపారవేత్తలు తమ సలహాలు, సూచనలతో శనివారం ఉదయం 11 గంటలకు ఆదోని ఆర్టీసీ గ్యారేజీలో నిర్వహించనున్న ప్రీ-బిడ్ అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9959225797, 9959166566 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## చంద్రబాబును సీఎం చేయడమే మన అందరి కర్తవ్యం



**గోనెగండ్ల సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** చంద్రబాబుని అరెస్టు చేయడంతో మానసిక క్షభతో మృతి చెందిన వారి ఆత్మ శాంతించాలంటే చంద్రబాబునాయుడిని మళ్లీ సీఎంగా చేయడం మన అందరి కర్తవ్యం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకతి లక్ష్మీనారాయణ, తెలుగుయువత జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. గోనెగండ్ల మండలంలో చంద్రబాబు అరెస్టుతో బీ అగ్రహారం, అలువాల గ్రామాలలో టీడీపీ కార్యకర్తలు గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. అలువాలలో వీరన్న, బీ అగ్రహారంలో సుధాకర్‌నాయుడు మృతి చెందారు. విషయంను తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ శుక్రవారం అలువాల గ్రామాన్ని చేరుకొని మృతుడు వీరన్న భార్యకు ఆర్థిక సహాయంగా రూ.10,000 నగదు అందజేశారు. అలాగే బీ అగ్రహారం గ్రామానికి వెళ్లి సుధాకర్‌నాయుడు భార్యకు మరో రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల సర్పంచ్ భాషా, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటి సభ్యులు ఉట్ల రమేష్, అగ్రహారం గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన యువకులతో సైకో పాలనకు చరమగీతం పాడుతాం - టీడీపీ నాయకులు



**బేతంచెర్ల, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు కలిసొచ్చిన జనసేన యువరక్తంతో కలిసి సైకో పాలనకు చరమగీతం పాడుతామని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం పాతబస్టాండ్ నందు ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలనకు స్వస్తి చెప్పేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబుతో రాజమండ్రి జైలులో కలిసినప్పుడు ఇచ్చిన మాటతో బయటకు వచ్చి ఎన్నికల బరిలో కలిసి పోటీ చేస్తామనడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు దోహదం చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేనలో యువత అధిక సంఖ్యలో ఉన్నారని స్వామి వివేకానంద చెప్పినట్లుగా వంద యువతను ఇస్తే ప్రపంచాన్ని జయిస్తానని అన్న నానుడితో సైకో జగన్ పాలనకు స్వస్తి చెప్పే కాలం దగ్గర్లో ఉందని వారు హెచ్చరించారు. జనసేన నాయకులు శ్రీకంటి మధు, చల్లా మద్దిలేటిస్వామిలు మాట్లాడుతూ రాష్ట్రం కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ టీడీపీతో కలిసి సైకోతో పోరాడుతామని ప్రకటిస్తే మంత్రులు సైతం మతికోల్పోయి ప్యాకేజీలంటూ మాట్లాడడం తగదన్నారు. వారితోపాటు టీడీపీ నాయకులు నంద్యాల మధు, రామ్మూర్తి, నారాయణస్వామి, జనసేన నాయకులు పోల మధు, శ్రీకాంత్, అధిక సంఖ్యలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**; జేసీఎస్ కన్వీనర్, కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్15, ప్రభాతవార్త ;** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాని జేసీఎస్ కన్వీనర్, కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహసారథులు కలిసిగట్టుగా పనిచేసి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్తూ ఆ కుటుంబంలో ఏ పథకానికి అర్హత ఉందో పరిశీలించి మన సీఎం జగనన‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలియజేయాలన్నారు. అలాగే జగనన్న ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పాలసీ గురించి కన్వీనర్లకు, గృహసారథులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సురేష్, ఆనంద్, దుర్గప్ప, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

